ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/- పేజీలు : 8 శుక్రవారం 8 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 91
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


### ఐపీఓ యోచనలో ఇండోసోల్

షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026–27లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చే యోచనలో ఉన్నట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదే శ్‌లో కొనసాగుతున్న 1 గిగావాట్ ఉత్పత్తి లైన్ ప్రారంభమైన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వెళ్లనున్నట్లు ప్రకటించింది. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద ఇండోసోల్ సోలార్ గుర్తింపు పొందిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం రూ.5,175 కోట్ల ప్రోత్సాహకాలను అందుకున్నట్టు వెల్లడించారు. ఇండోసోల్, క్వార్ట్జ్ నుండి సోలార్ పివి మాడ్యూల్స్ వరకు పూర్తి సమగ్ర గిగా స్కేల్ సోలార్ పివి తయారీ సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ సోలార్ రంగంలో ....

# హైదరాబాద్‌పై వరుణ గర్జన



- గంటన్నరపాటు దంచికొట్టిన వాన
- చెరువులను తలపించిన రహదారులు
- మునిగిన కార్లు.. కొట్టుకుపోయిన బైక్‌లు
- రోడ్ల మీద 4-5 కి.మీ. మేర ట్రాఫిక్ జాం
- కాలనీలు జలమయం.. ఇళ్లలోకి వరద
- ఖాజాగూడలో 13.3 సెం.మీ.,
- గచ్చిబౌలిలో 12.6 సెం.మీ. వర్షపాతం
- నగరంలో అనేకచోట్ల 10 సెం.మీ. పైనే..

2




## వచ్చే నెల 30లోగా స్థానిక సమరం!

- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులపై ఏమీ తేలని నేపథ్యంలో మూడు ఆప్షన్లు
- పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకెళ్లే అవకాశం

వివరాలు 2లో..

# బీజేపీ, బీఆర్ఎస్ బీసీ ద్రోహులు

- మోదీ, అమిత్ షా అడ్డుకున్నారు
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా చేశారు: సీఎం రేవంత్‌రెడ్డి
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రపతి మా వినతిని వింటే బీసీ కోటా ఇవ్వాల్సి వస్తుందనే అలా చేశారు
- బీజేపీది తొలి నుంచీ బీసీ వ్యతిరేక వైఖరే.. బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోంది



సూర్య న్యూఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల బిల్లుల విషయంలో కాంగ్రెస్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇస్తే 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులపై సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని భావించే మోదీ, అమిత్ షా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. గురువారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించి పది రోజుల ముందే - మిగతా2లో



## ప్రధాని మోదీ, జేపీ నడ్డాలదే బాధ్యత

- ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్నుకునే అధికారం వాళ్లిద్దరిదే
- ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది
- నోటిఫికేషన్‌ను జారీ.. సెప్టెంబర్ 9న ఈ ఎన్నిక
- నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ



## భారత్‌కు అమూల్యమైన రత్నం ఎంఎస్ స్వామినాథన్

- ఎంఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- 'కొంతమంది వ్యక్తుల సహకారాలు ఒక యుగానికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కావు
- ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా అలాంటి గొప్ప శాస్త్రవేత్త.

## ఓట్ల చోరీపై పోరాడేందుకు పిలుపు

రాహుల్ గాంధీ నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశం

# 2-3 నెలల్లో ఆర్ఆర్ఆర్ పనులు

- ఆరు లేన్లుగా అప్‌గ్రేడ్ చేయడం వల్లే ఆలస్యం
- నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకే టాస్క్‌ఫోర్స్ కమిటీ
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కలెక్టర్లు, ఎస్పీలను కూడా కేటీఆర్ తిడుతున్నారు
- మేం డైరీ రాస్తే పదేళ్లలో ఎన్నో పేర్లు రాయాల్సి ఉండేది
- వచ్చే వారం హ్యామ్‌రోడ్ల టెండర్లు
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో వెల్లడి



సూర్య హైదరాబాద్

రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారమని.. రెండు మూడు నెలల్లో పనులు ప్రారంభించాలనే చిత్తశుద్ధితో ఉన్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తి అయిందని, 6 లేన్లుగా అప్‌గ్రేడ్ చేయటంతోనే పనులు ఆలస్యం అయ్యాయని ఆయన వివరించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా ఉన్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. భూ పరిహారం చెల్లింపు ప్రక్రియ వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. - మిగతా2లో



## మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్

- ఓట్ చోరీపై రాహుల్ గాంధీ
- ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
- కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది
- నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది
- ఎన్నికల ఎలక్ట్రిక్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు
- మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో అక్రమాలు
- ఎగ్జిట్‌పోల్స్‌కు, ఎన్నికల ఫలితాలకు చాలా తేడా ఉంది
- బీజేపీ కోసం ఈసీ ఓట్లను దొంగిలించింది
- మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది

6

## 14న కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'బీసీ సభ'

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ నేతల భేటీ

కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు ఒత్తిడి చేయాలని నిర్ణయం




# రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం చేస్తోంది
- స్థానిక ఎన్నికల్లో డబ్బు ప్రవాహానికి ప్రణాళికలు వేస్తోంది
- పార్టీ పేరు చెప్పుకోలేని స్థితిలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు

సూర్య హైదరాబాద్

ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగాల్లో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని, ఆయనకు కేసీఆర్ ఫోబియా పట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కేసీఆర్ పేరును ప్రస్తావించకుండా ఉండలేని మానసిక రుగ్మత రేవంత్‌రెడ్డికి ఉన్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. బీసీ డిక్లరేషన్‌లోని ఇతర హామీలను పూర్తిగా పక్కన పెట్టిందని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం కేటీఆర్ సమక్షంలో తెలంగాణ - మిగతా2లో

# బీజేపీ, బీఆర్ఎస్ బీసీ ద్రోహులు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరాం. అయితే కాంగ్రెస్ నేతలు అపాయింట్‌మెంట్ కోరాక మోదీ, అమిత్‌షాలు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. వారు ఏం మాట్లాడుకున్నారో తెలియదు.

కానీ, రాష్ట్రపతి మా వినతిని వింటే రిజర్వేషన్లు ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని భావించి ఆమె అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్ షా అడ్డుకున్నట్టుగా మా మంత్రివర్గ సహచరులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఓ నిర్ధారణకు వచ్చారు. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో అందుబాటులో ఉంటామని రాష్ట్రపతికి తెలియజేసినా అపా యింట్‌మెంట్ ఇవ్వలేదు. ప్రభుత్వం మొత్తం ఢిల్లీకే వచ్చినా, రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరక్కపోవడం శోచనీయం, బాధాకరం, అవమానకరం..' అని సీఎం పేర్కొన్నారు.

**బీజేపీ, బీఆర్ఎస్ బీసీ ద్రోహులు..**

'బీజేపీ, బీఆర్ఎస్ నేతలు బీసీ వ్యతిరేకులుగా మారారు. 42 శాతం రిజర్వేషన్లకు బీఆర్ఎస్ కనీస నైతిక మద్దతు తెలపడం లేదు. రిజర్వేషన్లు 50 శాతానికి మించుతాయంటూ బీజేపీ అడ్డుకుంటోంది. బీజేపీది తొలి నుంచీ బీసీ వ్యతిరేక వైఖరే. మండల్ కమిషన్ సిఫార్సులను అడ్డుకునేందుకు కమండల్ యాత్రను ప్రారంభించింది. మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సెంట్రల్ యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించినప్పుడు యూత్ ఫర్ ఈక్వేషన్ పేరుతో వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది.

బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో బీజేపీతో అంటకాగుతూ బీఆర్ఎస్ శిఖండిలా వ్యవహరిస్తోంది. విధ్వంసకర పాత్ర పోషిస్తోంది. పది రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను, మూడు రైతు వ్యతిరేక బిల్లులను ఆమోదించిన బీజేపీకి బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించడం ఒక్క రోజు పని అని. కానీ చిత్తశుద్ధి లేనందునే బిల్లులు ఆమోదించడం లేదు..' అని రేవంత్ ధ్వజమెత్తారు.

**గల్లీ లీడర్‌లా కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు**

'బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెట్టుకింద ప్లీడర్‌లా, గల్లీ లీడర్‌లా మాట్లాడుతున్నారు. సామాజిక న్యాయ శాఖ మంత్రిని కిషన్‌రెడ్డి హైదరాబాద్‌కు తీసుకొని వస్తే ఆయనకు కావల్సిన వివరాలన్నీ అందిస్తాం. లేకుంటే ఆయన సమయం చెబితే మేమే ఢిల్లీలో అన్ని గణాంకాలు అందజేస్తాం. ముస్లింలు ముఖ్యమంత్రులు కావద్దనేలా కిషన్‌రెడ్డి మాట్లాడడం సరికాదు. ముస్లింలను తొలగిస్తే రిజర్వేషన్లు పెంచుతామని బీజేపీ నాయకులు అంటున్నారు. ఎలా తొలగిస్తారో.. ఎలా పెంచుతారో వాళ్లు చేసి చూపాలి. రిజర్వేషన్ల పెంపు, ఇతర విషయాల్లో కిషన్‌రెడ్డి అబద్ధాలు చెప్పినంత కాలం నేను నిజాలు చెబుతా..' అని ముఖ్యమంత్రి అన్నారు.

**మోదీని కుర్చీ దింపడమే పరిష్కారం**

'బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అన్ని ప్రయత్నాలు చేశాం. ఇక ముందు ఏం చేయాలనే దానిపై రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)తో భేటీ అవుతాం. మంత్రులు, పీఏసీతో చర్చించిన తర్వాత త్వరలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తాం. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఇతర సమస్యలన్నింటికీ పరిష్కారం మోదీని కుర్చీ నుంచి దింపడమే. ఇప్పటికైనా రాష్ట్రపతి, మోదీ బీసీ బిల్లులను ఆమోదించాలి..' అని రేవంత్ కోరారు.

**అందుకే రాహుల్ రాలేదు..**

'రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఇందిరా భవన్‌లో 4 గంటల పాటు తెలంగాణ కుల సర్వే, బీసీ రిజర్వేషన్ల పెంపు గురించి సావధానంగా విన్నారని.. వంద మంది ఎంపీలకు వివరించారని సీఎం చెప్పారు. శిబుసోరెన్ అంత్యక్రియలు.. ఓ కేసు విషయమై జార?ండ్ వెళ్లినందునే రాహుల్ జంతర్ మంతర్ సదస్సుకు హాజరుకాలేదని వివరించారు.

**ఓడిపోవడమే కేసీఆర్‌కు పెద్ద శిక్ష**

విలేకరుల సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'కాళేశ్వరం కమిషన్ రిపోర్టును అసెంబ్లీలో చర్చకు పెడతాం. అక్కడేం నిర్ణయిస్తారో చూద్దాం. ఈ విషయంలో ప్రతీకార చర్యలేవీ ఉండవు. కేసీఆర్‌ను కొత్తగా జైల్లో పెట్టాల్సిన అవసరం లేదు. చర్లపల్లి జైలుకు, ఆయన ఫాంహౌస్‌కు పెద్దగా తేడా లేదు. ఆయన ఇప్పటికే స్వీయ నిర్బంధంలో ఉన్నారు. అక్కడా అదే నాలుగు గోడలు.. పోలీసు పహారా..ఫాంహౌస్‌లోనూ అదే పహారా. ఎన్నికల్లో ఓడిపోవడమే ఆయనకు పడిన పెద్ద శిక్ష.. ' అని సీఎం వ్యాఖ్యానించారు.

**ఓటర్ల జాబితాలో అక్రమాలు నిజమే..**

ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ లేవనెత్తిన ఓటరు జాబితా అక్రమాలపై ముఖ్యమంత్రి స్పందించారు. 'ఓటర్ల జాబితాలో అక్రమాలు నిజమే. 2018లో కొడంగల్‌లోనే 15 వేల ఓట్లు తొలగించారు. నేను 8 వేల ఓట్ల తేడాతో ఓడిపోయా..' అని అన్నారు. చిట్‌చాట్ అనంతరం కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఇండియా కూటమి పక్షాల విందుకు రాహుల్‌గాంధీ ఆహ్వానం మేరకు రేవంత్ కూడా హాజరయ్యారు. విలేకరుల సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు మల్లు రవి, అనిల్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# 2-3 నెలల్లో ఆర్ఆర్ఆర్ పనులు

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఎన్‌హెచ్‌ఏఐ, ఎంవోఆర్‌టీహెచ్ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేసేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసుకున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సరైన ప్రణాళికలతో వెళ్లేందుకు.. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు.. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చైర్మన్‌గా, స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ కమిషనర్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, నీటిపారుదల, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మైనింగ్, పీసీసీఎఫ్, ఎన్‌హెచ్‌ఏఐ, ఎంవోఆర్‌టీహెచ్, ఆర్ అండ్ బీ ఎన్‌హెచ్ చీఫ్ ఇంజినీరు సభ్యులుగా ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ గురువారం సెక్రటేరియట్‌లో సమావేశమై పలు అంశాలపై చర్చించింది.

నీటిపారుదలశాఖకు సంబంధించి.. వరంగల్-ఖమ్మం సెక్షన్‌లో ఎన్‌హెచ్-153జీ పరిధిలోని ప్యాకేజీ 2లో చెరువుల అంశాన్ని ఎన్‌హెచ్ అధికారులు మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. మహబూబాబాద్, నెల్లికుదురు ప్రాంతంలో చెరువుల సమస్యలు, దాంతో పాటు హై లెవల్ బ్రిడ్జి ప్రతిపాదనల గురించి వివరించారు. ఎన్‌హెచ్-30 సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రోడ్డుతో పాటు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకు సంబంధించి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన.. ఇరిగేషన్ శాఖ నుంచి ఇబ్బందులేవైనా ఉంటే సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

12 ఎన్‌హెచ్ ప్రాజెక్టులకుగాను.. 6 ప్రాజెక్టులు అటవీ శాఖ అనుమతులులేక పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు మంత్రికి తెలపగా.. ఆ అనుమతుల కోసం అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. కల్వకుర్తి-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా ఉన్నారని, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేస్తే గొప్ప ప్రాజెక్టు పూర్తి చేసిన వారమవుతామన్నారు.



విద్యుత్‌శాఖకు సంబంధించి 220కేవీ, 400కేవీ లైన్ సమస్యలతోపాటు, 33కేవీ, 11కేవీ లైన్ షిఫ్టింగ్ సమస్యలున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి ఆయన.. ఏయే ప్రాంతాల్లో ఏ సమస్య ఉందో వివరాలు ఇవ్వాలని అడిగారు. సమస్యలను పరిష్కరించే బా?ధ్యతను విద్యుత్ శాఖ అధికారి ముషారఫ్ ఆలీకి అప్పగించారు.

గనులశాఖ నుండి కొన్ని అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలపగా.. ఆ పనులు వెంటనే పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని సంబంధిత అధికారి శ్రీధర్‌కు మంత్రి సూచించారు. ప్రధానంగా భూసేకరణలో రెవెన్యూశాఖకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా ఉన్నాయని.. వాటిని వెంటనే పరిష్కరించేందుకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేషకుమార్ కృషి చేయాలన్నారు. కొన్నిచోట్ల సున్నిత అంశాలు ఉంటాయని వాటి పట్ల మానవతా దృక్పథంతో మెలగాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన మంత్రి.. ఇక నుండి తరచుగా సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. 18న మరోమారు భేటీ అవుదామని, ఆ సమావేశానికి జిల్లా కలెక్టర్లు హాజరు అయ్యేలా చూడాలని సూచించారు. అన్నిశాఖల అధికారులూ సమన్వయంతో పనిచేస్తేనే టాస్క్‌ఫోర్స్ బాగా పనిచేసినట్టు అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్రాభివృద్దే ముఖ్యమన్న ఆయన.. రాష్ట్ర ప్రాజెక్టుల క్లియరెన్స్ కోసం త్వరలో ప్రధాని మోడీని కలుస్తామని వెల్లడించారు.

కలెక్టర్లు, ఎస్పీలనూ కేటీఆర్ తిడుతున్నారు

**మేం డైరీ రాయాలంటే గత పదేళ్లలో ఎన్నో పేర్లు రాసుకోవాల్సి ఉండేది: కోమటిరెడ్డి**

"కలెక్టర్లను, ఎస్పీలను సైతం కేటీఆర్ తిడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 నెలలకే.. 'డైరీలో రాసుకుంటున్నాం' అంటున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మా కార్యకర్తలు ఎంతో ఇబ్బంది పడ్డారు. మేము డైరీలు రాయాలంటే ఎన్నో పేర్లు రాసుకోవాల్సి ఉండేది" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కానీ, తామెప్పుడూ అలా చేయలేదన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ భేటీ అనంతరం సచివాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. గత పాలనలో పదేళ్ల పాటు జరిగిన అవినీతిపై కమిషన్ల ద్వారా విచారణ చేయిస్తున్నామని.. హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించి 12న కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని, వచ్చే వారం హ్యామ్‌రోడ్లకు టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు. తొలిదశలో రూ.6వేల కోట్లతో మూడేళ్లలో మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధిపై కేంద్ర మంత్రి గడ్కరితో సమావేశం జరిగిందన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఈ నెలలో క్యాబినెట్‌లో ఆమోదం లభిస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. విజయవాడకు ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరు చేస్తారన్నారు. అలాగే.. బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో చేసిన ధర్నా విజయవంతమైందన్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించినప్పుడు ఆయన మౌనం వహించారు. బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి తనది కాదన్న కోమటిరెడ్డి.. ఉమ్మడి నల్గొండజిల్లా అభివృద్ధే తన లక్ష్యమన్నారు. సినీ కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై శుక్రవారం చర్చిస్తామన్నారు.

# రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా: కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌వన్నీ డ్రామాలే..: '42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ఓట్లు వేయించుకున్న రేవంత్.. ఇప్పుడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత రిజర్వేషన్ల పెంపు జరుగుతుందన్నట్టుగా మాట్లాడుతున్నారు. గతంలో తెలంగాణ సాధించిన తర్వాతే తిరిగి వస్తానని ప్రకటించి ఢిల్లీ వెళ్లిన కేసీఆర్ లక్ష్యాన్ని చేరుకున్నారు. అదే తరహాలో ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ బీసీ రిజర్వేషన్లు సాధించారో లేదో చెప్పాలి. ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో సీఎం రేవంత్ ఏకకాలంలో డ్రామా చేస్తున్నాడు. చంద్రబాబు కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టే డ్రామాలకు పాల్పడుతున్నాడు. చివరివరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని రేవంత్ చెప్తున్న మాటలు ఆయన డ్రామాలో భాగమే..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారు..**

'బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ కండువాలు వేసుకుని దేవుడి కండువాలు కప్పుకున్నామని చెప్తున్నారు. వారు ఏ పార్టీలో ఉన్నారో రాష్ట్రంలో చిన్న పిల్లలను అడిగినా చెప్తారు. కానీ అసెంబ్లీ స్పీకర్‌కు మాత్రం ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో తెలియడం లేదు.

స్థానిక సంస్థల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ అడ్డగోలుగా నిధులు సమకూర్చుకుంటోంది. గడిచిన 20 నెలల్లో సంపాదించిన అవినీతి సొమ్మును స్థానిక ఎన్నికల్లో పంచేందుకు ప్రణాళికలు వేసుకుంటోంది. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ పదేళ్లు వెనక్కి పోయింది. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుంది..'అని కేటీఆర్ అన్నారు.

**కార్యకర్తలకు న్యాయం చేస్తాం**




'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం తెలంగాణ అభివృద్ధిపై దృష్టి సారించడంతో పార్టీ కార్యకర్తలకు తగినంత న్యాయం చేయలేకపోయాం. పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను కాపాడుకుని వారికి అండగా నిలుస్తాం. పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలి. కొందరు చెప్తున్నట్లు బీఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనమయ్యేది లేదు. తెలంగాణ ఉన్నంత కాలం గులాబీ కండువా ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీలను మట్టి కరిపించి మళ్లీ కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుందాం..'అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 30లోగా స్థానిక సమరం!

హైదరాబాద్

వచ్చే నెల 30వ తేదీలోగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులపై ఏమీ తేలని నేపథ్యంలో మూడు ఆప్షన్లు పరిశీలిస్తున్నా.. పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకెళ్లే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గ్రామ పంచాయతీ పాలకమండళ్ల గడువు ముగిసి ఏడాదిన్నరకు పైగా, మండల, జిల్లా పరిషత్‌ల కాలపరిమితి పూర్తయి ఏడాదికి పైగా కావడంతో కేంద్రం నుంచి గ్రాంట్‌లు, కేంద్ర పథకాల నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి కుంటుపడింది. ఈ నేపథ్యంలో ఈ సంస్థల పనితీరును చక్కదిద్ది గ్రామ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గాడిలో పెట్టడం, కోర్టు గడువు దృష్ట్యా వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. రాజకీయపార్టీ గుర్తులపై జరిగే మండల, జిల్లా పరిషత్ (ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు) ఎన్నికలను ముందుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టుగా అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది. అవి ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనతో ఉన్నట్టు సమాచారం.

**8వ తేదీలోగా ఓటర్ల తుది జాబితా**

ఈ నెల 8వ తేదీలోగా గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల తుది జాబితాలను (అసెంబ్లీ ఓటర్ల లిస్టల ఆధారంగా) రూపొందించాలని జిల్లా కలెక్టర్లను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించింది. దీనికి సంబంధించి గ్రామపంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను గ్రామ కార్యదర్శులు సరిపోల్చి సిద్ధం చేసిన విషయం తెలిసిందే.

## హైదరాబాద్‌పై వరుణ గర్జన

కురిసేదాకా తెలియనే లేదు.. వరద పోటుతో బెంబేలెత్తించే భారీ వర్షం అని! ఉదయం నుంచి ఎండ దంచికొడితే మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా మబ్బులు కమ్ముకున్నాయి. కొద్దిసేపటికే ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్లుగా గంటన్నరపాటు కుండపోతగా వర్షం దంచికొట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం పలుచోట్ల ఇలా వరుణుడు కంగారెత్తించాడు. ప్రత్యేకించి నాలుగు రోజుల క్రితమే భారీ వర్షంతో ఉక్కిరిబిక్కిరైన హైదరాబాద్‌లో వరుణుడు మరోసారి గర్జించాడు. దీంతో జనజీవనం ఉక్కిరిబిక్కిరైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సాయంత్రం 6:30 నుంచి 8 గంటలవరకు వర్షం పడింది. క్షణాల్లోనే వరద పోటెత్తింది. రోడ్లు చెరువులను తలపించాయి. కార్ల అద్దాల వరకూ నీళ్లొచ్చాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవొచ్చు. ప్రవాహ తీవ్రతకు రోడ్డు పక్కన, ఇళ్ల వద్ద పార్క్ చేసిన బైక్‌లు కొట్టుకుపోయాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీళ్లు రావడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్తీల్లో బియ్యం, పప్పులు తదితర నిత్యావసరాలు తడిసిముద్దవడంతో బడుగుజీవుల పరిస్థితి దయనీయంగా మారింది. కూకట్‌పల్లి, మూసాపేట, అమీర్‌పేట, ఎస్సార్‌నగర్, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఖైరతాబాద్, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితరచోట్ల భారీ వర్షం పడింది. ఆరాంఘర్, సూరారం మల్లారెడ్డి కాలేజీ, లింగపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జి, బండ్లగూడ రత్నదీప్ సూపర్‌మార్కెట్, గంగారం, చందానగర్ ప్రాంతాల్లో 4-5 కి.మీ మేర వాహనాలు నిలిచిపోయాయి. పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. విద్యుత్తు వైర్లు తెగిపడటంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రేటర్ పరిధిలో 43 ఫీడర్ల పరిధిలో విద్యుత్తు సరఫరా సమస్యలు ఏర్పడ్డాయి. లంగర్‌హౌస్, ప్రశాంత్‌నగర్, వినాయక్‌నగర్, రామంతాపూర్‌లోని శ్రీనివాసకాలనీ, ముషీరాబాద్, అంబర్‌పేట్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్-12 వెంగళరావు భవనం వద్ద విద్యుత్తు స్తంభం పడిపోయింది. శేరిలింగంపల్లి ఖాజాగూడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంతంలో రాత్రి 11 గంటల వరకు 13.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. గచ్చిబౌలిలో 12.6 సెం.మీ, శ్రీనగర్ కాలనీలో 11.13, సరూర్‌నగర్‌లో 11.3, మణికొండలో 10.9, ఖైరతాబాద్‌లో 10.4, ఎల్బీనగర్‌లో 9.7 సెం.మీ వర్షపాతం నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో 14.8 సెం.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలోని అడ్డగూడూరులో 12.1, వలిగొండలో 10.4, నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో 13.6, సూర్యాపేట జిల్లా నడిగూడెం 9.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. కాగా వర్షాలు, వరదల కారణంగా రంగారెడ్డి జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలపై దృష్టిసారించి.. అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదని, అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కాగా ఆకస్మిక వర్షాలు, వరదలపై జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. గురువారం ఆయన పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం నుంచి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో కొన్నిచోట్ల 12 సెం.మీ వర్షపాతం నమోదైందని చెబుతూ రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని చెప్పారు. డ్రైనేజీ మూతలు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా వర్షాలు, వరదల కారణంగా నగరంలో ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు 250 బృందాలు పనిచేస్తున్నాయని సీఎసకు అధికారులు వివరించారు. విద్యుత్తు సరఫరాకు సంబంధించి 250 ఫిర్యాదులు వచ్చాయని.. వీటిలో 149 సమస్యలను వెంటనే పరిష్కరించినట్లు చెప్పారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం**

హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో గురువారం అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అదేశించారు. జీహెచ్ఎంసీతోపాటు పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## 14న కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'బీసీ సభ'

హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 14న కరీంనగర్ వేదికగా 'బీసీ సభ'నిర్వహించాలని నిర్ణయించింది. తొలుత ఈ నెల 8న కరీంనగర్‌లో బీసీ సభ నిర్వహిస్తామని ప్రకటించినా తక్కువ సమయంలో భారీ సభ నిర్వహించడం సాధ్యం కాదనే అభిప్రాయంతో 14వ తేదీకి వాయిదా వేసింది. ఈ సభ వేదికగా బీసీ రిజర్వేషన్ల అంశంపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ కీలక నేతలు గురువారం భేటీ అయ్యారు.

# మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్..

న్యూఢిల్లీ

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగారు. మహారాష్ట్ర,కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడిందని, బీజేపీ కోసం ఈసీ ఓట్లను చోరీ చేస్తోందంటూ ఆరోపించారు. ఈ మేరకు బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో సుమారు లక్షకు పైగా నకిలీ ఓట్లు ఉన్నాయని ఆరోపణలు చేశారు. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రకటించారు. ఓట్ చోరీ పేరిట గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ సుదీర్ఘంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ప్రజెంటేషన్‌లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.


ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది
నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు మహారాష్ట్ర ఎన్నికల పరిణామాలతో బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని మాకు అర్థమైంది కర్ణాటక లోక్ సభ ఎన్నికల్లో 16 సీట్లు గెలుస్తామని అంచనా వేశాం. మా అంచనాలు తప్పాయి. కాంగ్రెస్ 9 సీట్లలో గెలిచింది. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు స్పెషల్ టీం ఏర్పాటు చేశాం సింగిల్ బెడ్రూం ఇంట్లో 48 ఓట్లు ఎలా వచ్చాయి ఇంటి నెంబర్ '0' తో వంద ఓట్లున్నాయి బెంగళూరు సెంట్రల్ సహా ఏడు ఎంపీ స్థానాల్ని అనూహ్యంగా ఓడిపోయాం

**మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది**

ఎన్నికల్లో చోరీ జరిగిందని మహారాష్ట్ర ఎన్నికలతో మాకు క్లారిటీ వచ్చింది
బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంపై పరిశోధన చేశాం
మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది
మహదేవ్ పూర్‌లో ఒకే అడ్రస్‌తో 10వేలకు పైగా ఓటరు కార్డులున్నాయి.
ఓటరు కార్డు మీద పదివేల ఓట్లు పడ్డాయి
మహదేవ్‌పూర్‌లో బీజేపీ 1,14,046 మెజారిటీ వచ్చింది
మహదేవ్‌పూర్‌లో 40వేలకు పైగా ఓటర్లకు ఫేక్ ఐడీ కార్డులున్నాయి

**అలాంటి ఓట్లు వేలల్లోనే..**

బీహార్ ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలి
కర్ణాటకలోనూ అక్రమాలు జరిగాయి
ఒకే పేరు, ఒకే పొటో, ఒకే అడ్రస్ ఉన్న వ్యక్తికి వేర్వేరు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉంది



ఇలాంటి ఓట్లు వేలల్లో ఉన్నాయి
ఇంటి నెంబర్ 0తోనూ వందల ఓట్లు ఉన్నాయి
సింగిల్ బెడ్రూల్ ఇంటికి 48 ఓట్లు ఉన్నాయి
ఈసీకి వ్యతిరేకంగా మా దగ్గర ఆటంబాంబ్ లాంటి ఆధారాలున్నాయి
మహారాష్ట్ర ఫలితాలపైనా అనుమానాలు
మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై అనుమానాలు ఉన్నాయి
మహరాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది
జనాభా కంటే ఓట్లు ఎక్కువగా ఉన్నాయి
పోలింగ్‌నాడు సాయంత్రం 5 గంటల తర్వాత మహారాష్ట్రలో భారీగా ఓటింగ్ జరిగింది
పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. అయినా ఎలా సాధ్యమైంది?
మహారాష్ట్ర ఓటర్ జాబితాలో ఫేక్ ఓటర్లను చేర్చారా?
కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు
ఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ వద్ద ఆటం బాంబ్ లాంటి ఆధారాలు ఉన్నాయి
పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. కానీ ఓటింగ్ శాతం భారీగా పెరిగింది
అంచనాలకు అందని ఫలితాలు.. ఎలా?
బీహార్‌లో లక్షల మంది ఓటర్లను తొలగించారు.
ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయి
ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశాం హర్యానా, మధ్యప్రదేశ్‌లో అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనా అనుమానాలు ఉన్నాయి ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే ఇమ్యూనిటీ వస్తోంది ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కూడా తప్పుతున్నాయి
అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయి

**కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా.. ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం అని హెచ్చరించారాయన. అయితే ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండిస్తోంది.

## మాకు మా దేశాల ప్రయోజనాలు ముఖ్యం

# అమెరికాకు తేల్చి చెప్పిన భారత్

న్యూఢిల్లీ : భారత్ –అమెరికా సంబంధాలు మరింత దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో భారత్ రగిలిపోతోంది. బయటకు అంత ఘాటుగా స్పందించకపోయినప్పటికీ లోలోపల చాలానే కోపం చాలానే ఉందని అర్థమవుతోంది. భారత్‌పై టారిఫ్‌ను మొదట పాతిక శాతంతో మొదలు పెట్టిన ట్రంప్ దాన్ని ఇప్పుడు 50 శాతానికి తీసుకెళ్లారు. దీనిపై సోషల్ మీడియా వేదికలపై మాత్రమే స్పందిస్తున్న భారత్ ప్రభుత్వం నేరుగా ఎక్కడా బహిరంగ వేదికలపై స్పందించడం లేదు. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఈ అంశంపై పరోక్షంగా స్పందించారు. ట్రంప్ పేరును ప్రస్తావించకుండా రియాక్ట్ అయ్యారు. రైతులే తమకు మొదటి ప్రాధాన్యత అని ప్రధాన మంత్రి మోదీ గురువారం అన్నారు. రైతుల సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.వాస్తవానికి, భారతదేశ హరిత విప్లవం పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ 100వ జయంతి సందర్భం గా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. న్యూఢిల్లీలో ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "మా రైతులకు సంబంధించిన ప్రయోజనాలకు మేము అత్యధిక ప్రాధాన్యతనిస్తాము. భారతదేశం తన రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీపడదు." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దీని కోసం నేను మూల్యం చెల్లించాల్సి వస్తుందని నాకు తెలుసు. రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం మేము



అన్ని ప్రయ త్నాలు చేస్తాము. వారి ప్రయోజనాల విషయంలో రాజీపడ బోము. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, ఆదాయానికి కొత్త మార్గాలు అన్వేషించడం వంటి లక్ష్యాలపై మేము నిరంతరం పని చేస్తున్నాం. మా ప్రభుత్వం రైతుల శక్తిని దేశ పురోగతికి ప్రధాన వనరుగా భావించింది."భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నా యి, కానీ ఇది ఇంకా ఖరారు కాలేదు. అమెరికా వ్యవసా యం, పాడి పరిశ్రమపై ఒప్పందం చేసుకోవాలని కోరుకుం టోంది. ఒత్తిడి కూడా చేస్తోంది, కాని భారత్ దీనికి సిద్ధంగా లేదు. ఇప్పుడు అమెరికా రష్యా పేరుతో సుంకాన్నీ పెంచింది. రష్యా నుంచి భారత్ చమురు కొనడం ట్రంప్‌కు నచ్చలేదు. ట్రంప్ దీనిపై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారు. ట్రంప్ మొదట సుంకాన్ని పెంచుతామని బెదిరించారు.ఇప్పుడు బుధవారం (ఆగస్టు 6)న ఈ మేరకు సంతకం చేశారు.

# కాల్పుల మోతతో నిద్ర పోలేకపోతున్నాం ఆహారం నిండుకున్నాయి.. కుల్గాంలోని గ్రామస్తుల ఆవేదన

శ్రీనగర్

జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్ ప్రాంతానికి సమీపంలో ఉన్న అఖల్ గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరంతర కాల్పులు, బాంబుల మోత కారణంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతు న్నారని, రాత్రివేళ తాము నిద్రపోలేకపోతున్నామని, రేషన్ కూడా నిండుకున్నదని, తాగు నీరు లేదని వాపోయారు. కాగా, నంబర్‌దార్, చౌకీదార్ వంటి గ్రామ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. నంబర్‌దార్ తన ఇంట్లోని రేషన్ కూడా ప్రజలకు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన కూడా ఆహారం కొరత ఎదుర్కొంటున్నాడని చెప్పారు. ఈ నేపథ్యంలో రేషన్ కొరతను పరిష్కరించాలని, గ్రామస్తులకు తాగునీరు, మందులు అందించాలని గ్రామ అధికారి షేక్ మెహబూబ్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతానికి తమను తరలించాలని అఖల్ గ్రామస్తులు కోరుతున్నారు.



## ప్రధాని మోదీ, జేపీ నడ్డాలదే బాధ్యత

ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఖరారు చేసే అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ నిర్ణయం తీసుకుంది. కూటమి పక్షాలన్నీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీతో పాటు మిత్రపక్షాల నాయకులు పార్లమెంటు కాంప్లెక్సులో సమావేశం నిర్వహించారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, జేపీ నడ్డా, టీడీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, జేడీయూతో పాటు శివసేన, ఎల్?జేపీ పార్టీల నేతలు ఆ సమావేశానికి హాజరయ్యారు. రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. అందులో అధికార పార్టీ తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే అధికారం మోదీ, నడ్డాకు ఇస్తూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. గురువారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ ఎన్నిక సెప్టెంబర్ 9న జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21ని చివరి తేదీగా ఉంది. అలాగే ఆగస్టు 22న నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. ఇక ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకుగాను రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ ఇటీవల నియమితులయ్యారు. న్యాయ మంత్రిత్వశాఖను సంప్రదించడంతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతి మేరకు ఈసీ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు. మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎలక్టోరల్ కాలేజీ జాబితా ఖరారైనట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్?ఖడ్ అనూహ్యంగా పదవికి రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ధన్?ఖడ్ ముందుగానే వైదొలిగారు. అనారోగ్య కారణాలతో తప్పుకుంటున్నట్లు రాష్ట్రపతికి లేఖ రాసిన ఆయన తక్షణమే రాజీనామా అమల్లోకి వచ్చేలా చూడాలని కోరారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదం లభించగా ఈసీ ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది.

## భారత్‌కు అమూల్యమైన రత్నం ఎంఎస్ స్వామినాథన్

భారతదేశ వ్యవసాయ రంగానికి దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ చేసిన కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. స్వామినాథన్ మన దేశానికి ఓ రత్నం లాంటి వారని కొనియాడారు. స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు మాట్లాడారు.

'కొంతమంది వ్యక్తుల సహకారాలు ఒక యుగానికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కావు. ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా అలాంటి గొప్ప శాస్త్రవేత్త. ఆయన భారతమాతకు నిజమైన పుత్రుడు. ఆయన విజ్ఞానాన్ని ప్రజాసేవకు మాధ్యమంగా మార్చారు. దేశ ఆహార భద్రతను తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు. ప్రొఫెసర్ స్వామినాథన్‌ను కలవడం నాకు ఒక విలువైన అనుభవంగా నిలిచింది. ఆయన ఎప్పుడూ సైన్స్ అనేది కేవలం ఆవిష్కరణ కోసమే కాదని, అందరికీ అందించడానికి కావాలని చెబుతుంటారు. ఆయన తన పనితో దీన్ని నిరూపించారు. ఆయన ఆలోచనలు నేటి వ్యవసాయ రంగంలో కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయన నిజంగా భారత్?కు ఓ రత్నం లాంటి వారు. ప్రొఫెసర్ స్వామినాథన్‌కు భారత్ రత్న పురస్కారంతో సత్కరించే అవకాశం మా ప్రభుత్వానికి లభించడం గౌరవంగా భావిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రొఫెసర్ స్వామినాథన్‌తో ఉన్న అనుబంధం గురించి ప్రధాని మోదీ తెలిపారు. 'స్వామినాథన్‌తో నా అనుబంధం చాలా ఏళ్ల కిందటే మొదలైంది. అప్పట్లో గుజరాత్‌లో కరువు, తుపాను కారణంగా వ్యవసాయం గణనీయమైన సంక్షోభాన్ని ఎదుర్కొంది. కచ్ ప్రాంతంలో ఎడారి విస్తరిస్తోంది. అప్పట్లో మేం సాయిల్ హెల్త్ కార్డ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం. ఈ విషయంలో స్వామినాథన్ గారు చాలా ఆసక్తి చూపించి మాకు బహిరంగంగా సూచనలు ఇచ్చారు. అలాగే మార్గనిర్దేశం చేశారు. ఆయన సహకారంతోనే అద్భుతమైన విజయాన్ని సాధించగలిగాం' అని తెలిపారు.

బయో హ్యాపీనెస్‌కు పునాది మోదీ

బయో–హ్యాపీనెస్ అనే పదాన్ని రూపొందించడంలో డాక్టర్ స్వామినాథన్ సహకారాన్ని ప్రధాని మోదీ. నేడు ప్రపంచవ్యాప్తంగా జీవవైవిధ్యం గురించి చర్చలు జరుగుతున్నాయని, రక్షించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని మోదీ అన్నారు. కానీ స్వామినాథన్ ఒక అడుగు ముందుకు వేసి బయో–హ్యాపీనెస్ అనే భావనను సమాజానికి అందించారని చెప్పారు. జీవవైవిధ్యం శక్తితో స్థానిక ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురాగలమని డాక్టర్ స్వామినాథన్ నమ్మేవారని తెలిపారు.

## ఓట్ల చోరీపై పోరాడేందుకు పిలుపు



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నివాసంలో గురువారం రాత్రి జరిగిన విందు సమావేశానికి ఇండియా కూటమికి చెందిన 25 పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిహార్? ఓటర్ల జాబితా సవణతో పాటు బీజేపీ–ఈసీ ఓటు చోరీ మోడల్?పై తీవ్ర స్థాయిలో వ్యతిరేకతను వ్యక్తం చేశఆరు. ఐక్యంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ ద్వారా బీజేపీ చేస్తున్న ఓటు చోరి మోడల్ గురించి రాహుల్ గాంధీ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల కమిషన్, బీజేపీ కలిసి ఎలా రిగ్గింగ్ చేస్తున్నాయో వివరించిన్టలు కాంగ్రెస్ ఎక్స్?లో పోస్ట్? చేసింది. ఎన్నికల మోసాలను వ్యతిరేకిస్తూ ఐక్యతగా పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపింది. అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత మనపై ఉందని చెప్పింది. అలాగే రాహుల్ గాంధీ కూడా బీజేపీ–ఈసీ ఓట చోరి గురించి ఇండియా కూటమి నేతలకు వివరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున సోనియా, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హిమాచల్ సీఎం సుఖవీందర్ సింగ్ సుఖూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ తదితరులు పాల్గొన్నారు. వారితో పాటు ఎన్?సీపీ–ఎస్ చీఫ్ శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా, పీడీపీకి చెందిన మెహబూబా ముఫ్తీ, ఎస్?పీకి చెందిన అఖిలేశ్ యాదవ్, ఆర్?జేడీ నేత తేజస్వి యాదవ్, టీఎంసీ నేత చెందిన అభిషేక్ బెనర్జీ, శివసేన (%ఖదీు%) చీఫ్ ఉద్ధవ్ థాకరే, డీఎంకే నేత తిరుచ్చి శివ, టీఆర్ బాలు, సీపీఐఎం నేత ఎంఏ బేబీ, సీపీఐ %ణ% రాజా, ఎంఎన్?ఎమ్ చీఫ్ కమల్ హాసన్ ఉన్నారు. ఇప్పటి వరకూ జరిగిన వాటిల్లో అత్యంత విజయవంతమైన సమావేశమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ చూసిన ప్రతి నాయకుడూ ప్రజాస్వామ్యాన్ని ఎలా దారుణంగా హింసిస్తున్నారో చూసి షాక్ అయ్యారని అన్నారు. దేశానికి తక్షణమే డిజిటల్ ఓటర్ లిస్ట్ అవసరం ఉందని స్పష్టం చేశారు. పార్లమెంటులో ఇండియా కూటమి ఏకతాటిపై ఎలా నిలబడిందో, అదే ఐక్యత ఈ సమావేశంలోనూ కనిపించిందని మరో నేత అన్నారు. ప్రజాస్వామ్య రక్షణకు ప్రతి నాయకుడూ సిద్ధంగా ఉన్నారని

# సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి

ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికం లో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి. "పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీ మణి, పరిశోధకురాలు, సాహిత్య విమర్శకురాలు. వచన కవిత్వం కూడా వ్రాసారు. ఆమె వేదికలమీద అనర్గళంగా ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. ఆమె వాగ్ధాటికి శ్రోతలు తన్మయులయ్యే వారు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో కూడిన ప్రసంగాలు విన ఇంపుగా ఉండేది. ఆమె దివాకర్ల వేంకటవధాని శిష్యురాలు. 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో "మహాలక్ష్మి ముచ్చట్లు" అని వినిపించేది. యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 – అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న పాలమూరు జిల్లా ( నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొనసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు" అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాష తో కూడా పరిచయం ఉండేది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని



చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది. 1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రాంభించారు. తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920–40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950–70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల (2000) కథా సంపుటి 1980–1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు. యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణా మాండలిక నుడికారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో "ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు. యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్దులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను ' ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలగా వెలువ రించారు. మలేషియాలో జరిగిన తెలుగు సమ్మేళనంలో కవయిత్రిగా పాల్గొని, ప్రశంసలందు కున్నారు. పారిజాతా పహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాదకత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.

# మహిళలకు స్ఫూర్తి ప్రదాత

శతాబ్దాల శ్వేత జాతీయుల పాలనలో అష్టకష్టాలు అనుభవించి, ఆంగ్లేయుల దాస్య శృంఖలాలను తెంచు కునేందుకు ఎందరో పోరాట పటిమను, తెగువను చూపించారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. తమ సర్వస్వం స్వాతంత్ర సాధనకోసం త్యాగం చేసిన వారు ఎందరో ఉండగా, మగ వారితో సమానంగా కొంత మంది మహిళలు కూడా తెగించి స్వేచ్ఛా భారతం కోసం పోరాటం సల్పిన ఘన చరిత్ర ఉంది. సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు అధిక ప్రాముఖ్యత ఇచ్చే రోజుల్లో మహిళలు స్వతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశ పౌరుషాన్ని చాటిన సందర్భాలు మరచి పోలేనివి. తాము అబలలము కామని, త్యాగాలకు వెరవమని నిరూపించి, తెగించి బ్రిటీషర్లతో పోరాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాము లయ్యారు. అలాంటి వారిలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సేవకు రాలు సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవి ముఖ్యులు. సూర్యదేవర రాజ్యలక్ష్మిదేవి (మే 18, 1914 – ఆగష్టు 8, 2010) కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరుల పాడులో మే 18, 1914లో వాసిరెడ్డి సీతా రామయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఆమె గురువు అతను కవి, పండితుడు జంగా హనుమ య్య చౌదరి ఉత్తమ విషయ పరిజ్ఞానాన్ని బోధించి, విద్వత్తు కలిగించారు. సూర్య దేవర నాగయ్యతో రాజ్యలక్ష్మి దేవికి పదేళ్ళ వయస్సులో వివాహ మై, ఆమెక 16 ఏళ్ళకు అత్తవారింటికి వచ్చేవరకు విద్యా వ్యాసంగాలు కొన సాగించారు. వీరులపాడులో గ్రంథాలయాన్ని వినియోగించు కుని, తాపీధర్మారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, త్రిపురనేని రామ స్వామి చౌదరి వంటి సంఘ సేవకులు రచించిన గ్రంథాలను రాజ్యలక్ష్మిదేవి ప్రతి రోజూ తెచ్చుకుని చదివి అవగాహన చేసుకునేవారు. ఇవన్నీ ఆమెలో స్వతంత్ర్య భావాలను, స్వేచ్ఛాభిలాషను పెంచాయి. 1920లో గాంధీజీ ఇచ్చిన పిలుపు విని దేశసేవకు నడుం బిగించారు. 1930లో ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొనాలని అనుకున్నా, ఆమె జెట్కలుశిక్ష అనుభవించటానికి, సత్యా గ్రహం చేయటానికి భర్త, ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. రాట్నంపై నూలు వడకటం, హిందీ నేర్చుకోవటం, ఖాదీ ధారణ అక్కడ పరిపాటి. ఉద్యమం ప్రచారం చేస్తూ రాజ్యలక్ష్మిదేవి దగ్గర బంధువెట్కన అన్నపూర్ణమ్మతో శాసనోల్లంఘన చేయతల పెట్టారు. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ శాసనధిక్కార నినాదాలు




ఊరేగింపుగా వెళ్లగా పోలీసులు అరెస్టు చేశారు. శిక్ష గురించి న్యామూర్తుల ఇళ్ళలో సైతం స్త్రీలు వీరికి అండగా నిలవడంతో ఆ శిక్ష రద్దు చేసి నామమాత్రపు శిక్షను విధించగా, రాజ్యలక్ష్మిదేవిని రాయవేలూరు జెట్కలుకు తరలించారు. రాజ్యలక్ష్మి ఖాదీ ప్రచారం, మహిళా ఉద్యమం, రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కష్టపడి చదివి రాష్ట్రభాష పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు.

అస్పృశ్యతా నివారణ కోసం ఆమె తన వంతు కృషి చేశారు. హరిజన స్త్రీలను అందరితో పాటు గౌరవించేవారు. 1940లో వ్యక్తి సత్యాగ్రహం ఆరంభమైంది. గుంటూరు జిల్లాలో ఆ సత్యా గ్రహం చేయడానికి అనుమతి లభించిన తొలిస్త్రీ రాజ్యలక్ష్మి. 1941 జనవరి 30లో బాపట్ల తాలూకాలోని బ్రాహ్మణ కోడూరులో ఆమె సత్యాగ్రహం చేశారు. పోలీసులు అరెస్ట్ చేసి, రెండు నెలల జెట్కలు శిక్ష, వందరూపాయల జరిమానా విధించారు. ఆమె జెట్కల నుండి విడుదలెట్క మద్రాసులోని ఆంధ్ర మహిళా సభకు చేరుకున్నారు. తరువాత తెనాలి వెళ్ళి ట్యుటోరియల్ కాలేజిలో చేరి బెనారస్ మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆమె చేబ్రోలు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉండి మహిళా భ్యున్నతికి దేశాభ్యు దయానికి పాటు పడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమంలో రాజ్యలక్ష్మిదేవిని శాసనధిక్కార శాఖ సభ్యురాలిగా నియమించారు. ఆమె రహస్యంగా జిల్లాలన్నీ తిరిగి ప్రజలచే శాసన ధిక్కారం చేయించారు. పోలీసుల నుండి ఆమెను దేశభక్తులు కాపాడే వారు. రాజ్యలక్ష్మిదేవి 1941లో చేబ్రోలులో జాతీయ మహిళా విద్యాలయాన్ని స్థాపించారు. ఆ తరువాత అక్టోబరు 1945లో ఆంధ్ర రాష్ట్ర మహిళా రాజకీయ పాఠశాలను ప్రారంభించారు. భారత దేశానికి 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సిద్ధించినా, నెట్కజాము ఏలు బడిలో ఉన్న వారికి విముక్తి కలగలేదు. రాజ్యలక్ష్మిదేవి విరాళాలు, చందాలు పోగుచేసి నెట్కజాం వ్యతిరేక పోరాట నాయకు లకు తమ సంఘీభావాన్ని తెలిపారు. రాజ్యలకీదేవి వ్యక్తి గతంగా నెట్కజాం వెళ్ళి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాదు సంస్థానం స్వతంత్ర భారత దేశంలో విలీనమయ్యే వరకు ఆమె అక్కడి వారితో కలసి పోరాటం సాగించారు. 1950లలో తెలుగు దేశం అనే పత్రిక నడిపారు. మహిళాభ్యుదయ సంస్థలో మల్లాది సుబ్బమ్మ తదితరు లతో కలిసి మద్యపానానికి వ్యతిరేకముగా పోరాటం చేశారు. రాజ్యలక్ష్మి ఆగష్టు 8, 2010 న మరణించారు.

# ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఆగస్టు విప్లవం

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో దేశవ్యాప్తంగా శ్వేతజాతీయుల పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన "ఆగస్టు విప్లవం"గా పేరు గాంచిన అహింస, అవిధేయత యుత ఉద్యమం ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించింది. భారత జాతీయ ఉద్యమం అనేకానేక దేశాల వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలకు ఉత్తేజకంగా నిలిచింది. 1867లో దాదాభాయి నౌరోజి ఈస్ట్ ఇండియా కంపెనీ (భారతీయ తూర్పు సంఘం) స్థాపించారు. సురేంద్రనాథ్ బెనర్జీ ఇండియన్ నేషనల్ అసోసియేషన్ (భారత జాతీయ సంఘం)ను స్థాపించడం జరిగింది. పదవీ విరమణ చేసిన బ్రిటన్ ప్రభుత్వ ఉద్యోగి ఆలన్ హ్యూమ్ ప్రోత్సాహంతో ముంబాయిలో సమావేశమైన 73 మంది భారత ప్రతినిధులు, భారత జాతీయ కాంగ్రెస్ కు అంకురార్పణ గావించారు. పాశ్చాత్య విద్యాభ్యాసకులైన వారు, పాత్రికేయ, విద్యారంగ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాలు లేకుండా బ్రిటిష్ పాలన పట్ల సానుకూలత వ్యక్త పరిచారు. తమ తీర్మానాలను వైస్రాయ్, కొన్ని సార్లు బ్రిటిష్ పార్లమెంటుకు పంపడానికి పరిమితమైనారు. నిజానికీ కాంగ్రెస్ నాడు నగరాలలో నివసించిన శిష్ట జన వర్గానికి మాత్రమే పరిమితమైంది. కాంగ్రెస్ వాదులు తమను తాము స్వామి భక్తులుగా భావిస్తూ, బ్రిటిష్ సామ్రాజ్య భాగంగానే, తమ దేశ పరిపాలనలో భాగస్వామ్యాన్ని ఆశించి మాత్రమే, కార్యకలాపాలు కొనసాగించారు. దాదాభాయి నౌరోజీ బ్రిటీషు వారి హౌస్ ఆఫ్ కామన్స్ కు పోటీ చేసి, గెలిచిన "ప్రప్రథమ భారతీయుని"గా నిలిచారు. తిలక్ మొదటి సారిగా "స్వాతంత్ర్యం నా జన్మ హక్కు" అని ఎలుగెత్తి నినదించిన జాతీయ వాది. తిలక్, భారతీయ సంస్కృతిని, చరిత్రను, విలువలను నిర్లక్ష్యం చేస్తూ, కించపరిచిన బ్రిటిష్ విద్యా వ్యవస్థను తీవ్రంగా నిరసించారు. జాతీయ వాదులకు భావ ప్రకటనా స్వేచ్ఛ లేకుండడాన్ని సహించ లేక పోయాడు. అందుకే స్వరాజ్యమే ఏకైక మార్గమని నమ్మాడు. ప్రజలు , బ్రిటిష్ వారిపై తిరగబడడమే స్వరాజ్య సాధనా మార్గమని విశ్వసించాడు. బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ లు, తిలక్ ను సమర్పించారు. లాల్, బాల్, పాల్ జాతీయ వాదానికి రూపు రేఖల కల్పనలో కృతకృత్యులు కావడం, గాంధీజీ దక్షిణ ఆఫ్రికా నుండి భారత్ రాక, అనంతర సత్యాగ్రహ ఉద్యమ ఆచరణ , అహింసా పూరిత సహాయ నిరాకరణ ఉద్యమ ఫలితంగా లక్షలాది మంది భారతీయులలో పోరాట స్ఫూర్తిని తేగలిగింది. 1919 ఏప్రిల్ 13 నాటి ఆందోళన , జలియన్ వాలా బాగ్ (అమృత్సర్ మారణకాండ) దురంతం డయ్యర్ నేతృత్వంలో 1651 రౌండ్ల కాల్పులకు379 మంది మరణించినట్లు, 1137 మంది గాయాల పాలైనట్లు బ్రిటిష్ అధికారుల, 1499 మంది మృతి చెందిన, భారతీయుల అంచనా సంఘటన, దేశవాసులు క్రోధాగ్నికి రగిలింప చేసింది. మొదటి సహాయ నిరాకరణ 1920 లో స్వరాజ్య సాధనా లక్ష్యంతో కాంగ్రెస్ పునర్ వ్యవస్థీకరణ, 1922 లో గాంధీ 2 ఏళ్ల కారాగార వాసం, 1928లో సైమన్ కమిషన్ సిఫార్స్ తిరస్కరణ, భారత రాజ్యాంగ నిర్మాణానికి, మోతీలాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ముసాయిదా సంఘ ఏర్పాటు, 1929 డిసెంబర్ లోగా స్వపరి పాలన హోదా ఇవ్వకుంటే, సత్యాగ్రహ ఉధృత తీర్మానాలు , పెరిగిన రాజకీయ అసంతృప్తి , లాహోర్ లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపుకు క్రమానుగత హేతువులైనాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం సంపూర్ణ స్వాతంత్ర్య దినం పాటించాలని నిర్ణయమైంది. దేశ రాజకీయ వాదులు , విప్లవకారులు ఒక్కటి కావడానికి ఈ నిర్ణయం కారణభూతమైంది. 1930 మార్చి 22 నుంచి ఏప్రిల్ 6 వరకు ఉప్పు సత్యాగ్రహంగా విలువబడే 400కి.మీ.ల కాలినడక దండియాత్ర, 1931లో గాంధీ – ఇర్విన్ ఒప్పందం కుదిరినా, భగత్ సింగ్ ఆయన ఇరు సహచరులు సుఖదేవ్, రాజ గురులకు మరణ శిక్షలతో దేశవ్యాప్త నిరసనలు వెల్లువెత్తాయి. 1932 లో గాంధీ తిరిగి సత్యాగ్రహాన్ని చేపట్టారు. అనంతర పరిణామాలలో ఇలా దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ రూప ఆందోళనలు, సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబుల దాడులు, దహనాలు క్రమంలో 1942 ఆగస్టు,8 న చారిత్రాత్మక సంఘటనలో ముంబాయి గొవాలియా బ్యాంక్ మైదానంలో "కరో యా మరో" అని నినదించిన గాంధీజీ, భారత దేశం విడిచి పోవాలని (క్విట్ ఇండియా ) హెచ్చరిక జారీ చేస్తూ, ఉద్యమ ఉధృతికి శ్రీకారం చుట్టారు. ఆగస్టు 9న ఉద్యమం ప్రారంభమైంది. సుదీర్ఘ అహింసాయుత ఉద్యమాల ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. స్వాతంత్ర్యం సిద్ధించింది.

# పోలీసులకు రాఖీ కట్టిన ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్స్

-అమ్మాయిల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలి...

-ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం గర్ల్స్ కన్వీనర్ పల్సం సృజన





**-చౌటుప్పల్. ఆగస్టు 7. ప్రభాత సూర్య.** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో రాఖీ పండుగ ను పురస్కరించుకొని ముందస్తుగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం గర్ల్స్ కన్వీనర్ పల్సం సృజన ఆధ్వర్యంలో కళాశాల బాలికలు,మహిళ రక్షకబటులతో కలిసి చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్,సీఐ మన్మధ కుమార్,ఎస్ఐ యాదగిరి, పోలీసులకు రాఖీలు కట్టి వారికి రాఖి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మాయిలకు ఎప్పుడు రక్షణ కల్పించాలని చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యను కొనసాగించే విద్యార్థులపైన జరిగే దాడులను అరికట్టడానికి షీ టీం సహాయంతో తమకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు డోనూరు శ్రావణ్, నాయకులు శ్రీవల్లి, అఖిల, అక్షయ ,శ్రావ్య, ప్రవీణ్, ఆకాష్, నరేందర్, చందు, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో చేనేత దినోత్సవ వేడుకలు

-చేనేత వస్త్రాలు ధరించండి -చేనేత కళాకారులను ప్రోత్సహించండి...

-అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్



**చౌటుప్పల్.ఆగస్టు 7. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ చిన్న కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ క్లాత్. రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చేనేత కళాకారులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... చేనేత వస్త్రం ధరించండి చేత కళాకారులను ప్రోత్సహించండి జై చేనేత జై జై చేనేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్, కోశాధికారి మసరం యాదగిరి, రీసెంట్ చంద్రారెడ్డి స్వామి, తడక నరసింహ, జిల్లా బిక్షం, పిల్లలమర్రి అశోక్, గోశిక కరుణాకర్, విడం కైలాసం, పున్న రామకృష్ణ, బాష్పాల జగదీష్, గంజి రవి, గోశిక రవి,లోక విష్ణు,రావుల ముత్యాలు,వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మరబోయిన రవి యాదవ్.



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి** నియోజకవర్గం మసీద్ బండ లోని సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ నా కుమారుడు మారబోయిన భౌమిక్ యాదవ్ జాతీయ గ్రాప్లింగ్ రెస్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం, మరియు కుమార్తె మారబోయిన మోక్షిత జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరియు కుకట్పల్లి ఎమ్మెల్యే మాధవరామ కృష్ణారావు తమ నందీనగర్ నివాసంలో ఈ గురువారం ప్రత్యేకంగా ఆశీర్వదించారు. కేటీఆర్ మాట్లాడుతూ "ఈ యువ క్రీడాకారుల విజయాలు తెలంగాణ యువతకు ప్రేరణ. వారి క్రీడా వృత్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను." మాధవరావు "ఇద్దరు సోదరులు జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించడం తెలంగాణ క్రీడా వికాసానికి నిదర్శనం." మీ, మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం మారబోయిన రవి అన్ని కోడియాడారు.

# కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో వనమహోత్సవం



**చౌటుప్పల్.ఆగస్టు 7. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్ చైర్మన్ గుత్తా గోపాల్ రెడ్డి, గుత్తా కవిత ల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన వనమహోత్సవ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవాళి మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందని అన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి దండా అరుణ్ కుమార్, మోగదాల రమేష్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల రమేష్ గౌడ్, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు

అందుకే దేశవ్యాప్తంగా ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తారు

మర్రిగూడ పద్మశాలి సహకార సంఘం అధ్యక్షులు సంగేపు వేణుగోపాల్




**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత, అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ప్రతి ఏట ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తారు.. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని పద్మశాలి కాలనీ చేనేత సహకార సంఘం అధ్యక్షులు సంగేపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీ వాసులు అందరూ కలిసి చేనేత సహకార సంఘం భవనం వద్ద నుండి వట్టిపల్లి క్రాస్ రోడ్ ఇందిరమ్మ విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ సామాజిక ఆర్థిక అభివృద్ధికి చేనేత పరిశ్రమ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో జూలై 7, 2015లో కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా 1905లో కలకత్తా టౌన్ హాల్‌లో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమాన్ని స్మరించుకునేందుకు ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఎంపిక చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వరకు నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను ఎస్ఎన్డిపి అధికారులు,చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ...పటేల్ చెరువు నుండి గంగారం చెరువు వరకు, వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కొరకై వరద నీటి కాల్వ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను ఎస్ఎన్డిపి అధికారులతో కలసి పరిశీలించడం జరిగినదని, వరద నీరు కాల్వ నిర్మాణం సాగేలా చూడలని,పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని, మియాపూర్ డివిజన్ చందనగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు లబ్ధి చేకూరునని తెలిపారు, మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి డి,ఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## పోరు బిడ్డ రాసాల వెంకటేష్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని

వెంకటేష్ మృతదేహానికి నివాళులర్పించిన


సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**భువనగిరి, ఆగస్టు 07( ప్రభాత సూర్య):** బస్వాపూర్ గ్రామంలో నిరంతరం పేద ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల కోసం పనిచేసిన పోరు బిడ్డ రాసాల వెంకటేష్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బస్వాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ గా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత సిపిఎం పార్టీ కే దక్కిందని అలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో వెంకటేష్ పాత్ర ముందుండేదని వారు అన్నారు. కూలి రైతు వ్యవసాయ మహిళా హక్కుల కోసం జరిగే పోరాటాలలో ముందుండి నడిపించేవాడని వారు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శిగా రైతుల ఉందని వారు గుర్తు చేశారు. బస్వాపూర్ రిజర్వాయర్ సాధనలో రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న ప్రజలకు భూములు ఇప్పించడంలో వారి పట్ల నిలబడి పోరాటాలు చేయడంలో వెంకటేష్ పాత్ర కీలకమని వారు అన్నారు. గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేనున్నా అని ముందుండి వారి సమస్యల పరిష్కారం కోసం ముందు నడిచిన నాయకుడని వారు అన్నారు. వెంకటేష్ మరణం సిపిఎం ప్రజాసంఘాలకు బసవపురం గ్రామ శాఖకు తీరని లోటని వారి ఆశయాల కోసం గ్రామ శాఖ నాయకత్వం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం ముందుండి కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ సిపిఎం జిల్లా జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్, కొండ అశోక్,అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మీ, మాజీ సర్పంచ్ గునుగుంట్ల శ్రీనివాస్ ,శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మద్దెపురం బాలనరసింహ, ఉడుత విష్ణు, ఎండి బాబు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయంలో

జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**నల్గొండ ఆగస్టు 7 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వరకల శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉద్దేశించి వారు ఇలా అన్నారు ఆగస్టు7 భారత స్వాతంత్ర్యో ద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది పద్మశాలీనుద్దేశించి వారు మాట్లాడుతూ గాంధీ జీ సైతం రాట్నంపై నూలు వడికేందుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేశారన్నారు. 2017 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మొదటి చేనేత దినోత్సవాన్ని ప్రా రంభించారని, ఈ సందర్భంగా జాతీయ భారత చేనేత లోగోను ఆవిష్కరించి, ఆగస్టు ఏడో తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించి నిర్వహి స్తున్నట్లు చెప్పారు. అనంతరం చేనేత ప్రతిజ్ఞను చేసి అర్హులైన ప్రతి చేనేత కళాకారులకి చుట్టు పందు పథకం కింద అందరికీ అందించాలని జిఓ టాక్ లేని వారికి వెంటనే ఇప్పించాలని కోరడం జరిగింది అలాగే గుంట మగ్గం చీరలు తయారు చేసే వారందరూ ఎంతో ఇబ్బంది గురవుతున్నారని వారికి వెంటనే స్టాండ్ మొగ్గలు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరులు చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం జిల్లా జనరల్ సెక్రెటరీ పోతేపాక లింగస్వామి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ నల్లగొండ పట్టణ టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ తీరందాస్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా

చిట్టిపోలు ధనంజయ్య కు రాష్ట్ర అవార్డు




**చిట్యాల, ఆగష్టు 07( ప్రభాత సూర్య):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు చిట్టిపోలు ధనుంజయ్య కు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ అవార్డు హైదరాబాదులో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నాడు. తన నైపుణ్య మొగ్గంపై నేసిన పోచంపల్లి డబల్ ఇక్కత్ చీరకు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు దక్కింది. ఈ యొక్క కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పద్మశాలి కుల సంఘం సభ్యులు చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు


చేనేత పరిశ్రమ సందర్శన.

సంస్థాన్



**నారాయణపురం,ఆగష్టు 07( ప్రభాత సూర్య):** భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం చేనేత పరిశ్రమ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థాన్ నారాయణపురంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులను చేనేత పరిశ్రమపై అవగాహన కోసం సందర్శన చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చేనేత అనేది వస్త్రాలను నేయడానికి ఉపయోగించే ఒక నైపుణ్యం అని మరియు చేనేత రంగం గ్రామీణ ప్రాంతాలలో చాలా మందికి ఉపాధి కల్పిస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..నిజమైన భారతీయ సంస్కృతికి నిదర్శనం చేనేత వస్త్రాలు అని చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ. మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విధులు మరిచి మద్యం విందులో మునిగిన విద్యుత్ అధికారులు









**సంస్థాన్ నారాయణపూర్, ఆగష్టు 07(ప్రభాత సూర్య):** ఆత్మకూర్ (యం ), మోత్కూర్, గుండాల మండలాల విద్యుత్ శాఖ అధికారులు తమ విధులను మరచి మద్యం విందులో పాల్గొన్న ఘటన స్థానికంగా కలకలం రేపుతో ది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు మూడు మండలాలకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు ( ఏఈలు), మోత్కూర్ ఏడిఈతో పాటు ఇతర అధికారులు గురువారం విధులకు డుమ్మా కొట్టి చౌటుప్పల్ సమీపంలోని సరళ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో గోవిందులో పాల్గొన్నారు. ఈ విందు విద్యుత్ శాఖకు చెందిన కాంట్రాక్టర్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇందులో పలువురు అధికారులు మద్యం సేవించి, తందనాలు ఆడి హల్లాబుల్లా చేసినట్లు తెలుస్తుంది. వారు విధులకు హాజరు కాలేదని ప్రశ్నించినప్పుడు, తమకు భువనగిరిలో మీటింగ్ ఉందని కార్యాలయ సిబ్బందిని చెప్పించారని తెలుస్తుంది. కానీ భువనగిరి ఎస్ఇ కార్యాలయాన్ని సందర్శించగా, ఏమి మీటింగ్ లేదని స్పష్టత ఇచ్చారు. దీంతో అసలు కథ బయటపడింది. విద్యుత్ కార్యాలయల వద్ద కాళీ కుర్చీలు, తాళం వేసిన గదులు చూసి స్థానికులు అనుమానంతో ముమ్మరంగా వెతికారు. చివరకు పిఆర్ఆర్ ఫంక్షనాల్లో దావత్ జరుగుతుండగా వారు పట్టుబడినట్లు సమాచారం. విషయం బయటపడడంతో అక్కడున్న అధికారులు హడావుడిగా విందును వదిలేసి పారిపోయినట్లు చెబుతున్నారు. చర్యలు తీసుకోవాలంటూ స్థానికుల డిమాండ్ ఈ ఘటనపై స్థానికులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ప్రజాసేవలో ఉండాల్సిన అధికారులు విధులను విస్మరించి, తాగునీటి విందులకు వెళ్లడాన్ని ఖండించారు. విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బయో మైనింగ్ ప్లాంట్ ప్రారంభించిన ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్.ఆగస్టు07. ప్రభాత సూర్య:** యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ఆదేశాల మేరకు చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అంజన సాయి మెడోస్ 9,వ వార్డు కృష్ణవేణి స్కూల్ పరిసర ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి అధ్యక్షతన వనమోహెూత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, సిబ్బందితో కలిసి వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు. అలాగే చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 20,వార్డులలో వార్డుకు కేటాయించిన 300 సిబ్బంది,మున్సిపల్ స్టాఫ్ అందరూ కలిసి వారికి కేటాయించిన వార్డులు, డంపింగ్ యార్డ్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం గోల్డెన్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేసినటువంటి బయో మైనింగ్



ప్లాంట్ నీ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి,ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మేనేజర్ అంజయ్య, ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి,




మున్సిపల్ మేనేజర్ అంజయ్య,మాస్ ప్లాంటేషన్ సూపర్వైజింగ్ ఆఫీసర్లు రఘుపతి , లింగయ్య , శానిటరీ ఇన్స్పెక్టర్హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ మహేష్, ఈ ఈ రేణుకుమార్ ,కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ గుత్తా గోపాల్ రెడ్డి, కృష్ణవేణి స్కూల్ పాఠశాల యాజమాన్యం, కాలనీ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, ఆర్ పి లు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

ఆర్టీసీ ప్రాంగణంలో మొక్కలు నాటిన ట్రినిటీ విద్యార్థులు...



**-చౌటుప్పల్ ఆగస్టు 7. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచాలనే సదుద్దేశంతో చౌటుప్పల్ పురపాలక సంఘం సౌజన్యంతో ట్రినిటీ విద్యార్థులు పాఠశాల సంస్థల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ ఖాళీ స్థల ప్రాంగణంలో చిన్నారుల చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, టి ఎస్ ఆర్ టి సి అధికారులు ముఖ్యఅతిథిలుగా పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులకు ఈ దశ నుంచే సమాజం పట్ల,వన ప్రకృతి పట్ల అవగాహన కల్పించడంలో త్రినిటీ విద్య సంస్థ తనకు తానే సాటి అని అన్నారు. విద్యార్థులు సామాజిక సేవలో పాలుపంచుకోవాలని సూచించారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో త్రినిటీ సంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు, ప్రిన్సిపల్ కం డైరెక్టర్ ఉజ్జీని మంజుల, పాఠశాల విద్యార్థులు, ఆర్టీసీ అధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు.

## పిడుగు పడి బుడ్డల పొట్టు వామి దగ్ధం



**పెబ్బేర్ ఆగస్టు 7 ప్రభాత సూర్య** పెబ్బే మున్సిపల్ కేంద్రంలో వెంకటేశ్వర కాలనీలో గురువారం రాత్రి 7:30 గంటల సమయంలో పిడుగు బుడ్డల వామి మీద పడి అంటుకోవడం జరిగింది దగ్గర సమీపంలో ఉన్న కొంతం దయాకర్ రెడ్డి కొత్తకోట ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి పిలిపించారు ఫైర్ స్టేషన్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పేశారు అదే సమయంలో వానదేవుడు గంట పైన కరుణించినందుకు బుడ్డల వామి ఎక్కువ నష్టం జరగలేదని తెలిపారు బాధితుడు లంబడి గోపాలు 50 మేక పిల్లలకు కొరకు 5 ట్రాక్టర్ ల బుడ్డల పోట్టును వామి ఏసి పెట్టుకున్నాడు పిడుగు పడి బుడ్డల వామి అందాజా 70,000 రూపాయల పొట్టు నష్టం జరిగిందని అన్నారు. పక్కనే రేకుల షెడ్డులో ఉన్న మేక లకు ఏం జరగలేదు అని యజమాని గోపాల్ తెలిపారు

## చేనేత కుటుంబానికి చేయూతగా నిలిచిన లయన్స్ క్లబ్




నిత్యవసర సరుకులు, నగదు అందజేత

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్

**చౌటుప్పల్.ఆగస్టు 7. ప్రభాత సూర్య :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల మున్సిపాలిటీలోని నిరుపేద, వికలాంగురాలు, చేనేత కార్మిక కుటుంబంనకు చెందినటువంటి మెరుగు సత్యనారాయణ గత కొన్ని రోజుల క్రితం పక్షవాతం తోటి మంచానికి పరిమితమైన పరిస్థితిలో ఉన్నారు. అతని భార్య క్రిందపడి కాలు విరిగి దీనావస్థలో ఉన్నది. అంతేకాకుండా వారి కూతురు అమృత కూడా పుట్టు పోలియోతో వికలాంగురాలైనప్పటికీ తల్లిదండ్రులకు సేవ చేయడం జరుగుతుంది. ఇట్టి పరిస్థితిని చూసినటువంటి లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ సభ్యులు స్పందించి "చేనేత కుటుంబానికి చేయూత "అనే కార్యక్రమాన్ని తీసుకొని లయన్స్



సభ్యులు మేమున్నామంటూ కుటుంబానికి సరిపడా కిరాణా సరుకులను, నగదును అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు . ఈ ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ మాట్లాడుతూ.. మానవసేవయే మాధవసేవ అని ఇటువంటి కుటుంబానికి చేయూతనందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు . చేనేత కార్మిక కుటుంబం పరిస్థితి వివరించగానే లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా సభ్యులు స్పందించి ప్రతి ఒక్కరు సేవా తత్పరతను చాటినందుకు వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ కార్యదర్శి ఎండి. అతహార్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మోగుదాల రమేష్, కటకం ప్రశాంత్, గోపగోనీ లక్ష్మణ్, వనం రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వేముల నరసింహ, సంపూర్ణ చారి పాల్గొన్నారు.

## పొలంబడిలో విద్యార్థులకు పంట పాఠాలు



విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుంది...

రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకుంటారు...

కలం వదిలి నారు చేత బట్టిన బచ్పన్ పాఠశాల విద్యార్థులు...

కరస్పాండెంట్ సామయాదిరెడ్డి, ప్రిన్సిపల్ ఎడ్ల హిమబిందు రెడ్డి

**-చౌటుప్పల్.ఆగస్టు 7. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బచ్పన్ పాఠశాల విద్యార్థులకు గురువారం పాఠశాల కరస్పాండెంట్ సామయాదిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. విద్యార్థులు పొలంబడిలో పంట పాఠాలను నేర్చుకున్నారు. నాటు వేస్తున్న మహిళా కార్మికులతో కలిసి కేరింతలు కొడుతూ నారుమడిలోకి దిగి నాటు చేతబట్టి స్వయంగా నాటు వేసి ప్రత్యక్ష అనుభూతిని పొందారు. విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పంటల నిర్వహణ గురించి పరిశీలన చేశారు. మొదట వరి పొలంలో నాటు వేసే విధానం, వరి సాగులో ఉపయోగించే పద్ధతులు, ఎరువుల వినియోగం వంటి వాటి గురించి విద్యార్థులు ఆసక్తిగా రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసే పంట విధానాన్ని,మన నిత్యం తినే ఆహారం బియ్యం ఎక్కడి నుంచి వస్తుందో స్వయంగా ఉపాధ్యాయులు



విద్యార్థులకు వివరించారు. పంటల గురించి పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయికి వచ్చి తెలుసుకోవడం చాలా బాగుందని విద్యార్థుల అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రిన్సిపాల్ ఏ హిమబిందు రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలో పంటల సాగు గురించి తెలుసుకోవడం ద్వారా మంచి అవగాహన వస్తుందని, అలాగే రైతుల శ్రమ ఏమిటో వారికి అర్థమవుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు పొలాలను చూపించడం ద్వారా వ్యవసాయ పద్ధతులపై ప్రత్యక్షనుభూతిని పొందుతారని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను, నిత్యం రైతుల ఎదుర్కొంటున్న సవాళ్లను స్వయంగా అర్థం చేసుకుంటారని అన్నారు. మనం నిత్యం తినే బియ్యం పండించే పంటలను స్వయంగా చూసి విద్యార్థులు గొప్ప అనుభూతికి లోనయ్యారని తెలిపారు. ఆహారం పండించడానికి రైతు పడే కష్టం తెలిసినవారు కచ్చితంగా ఆహారం వృధా చేయరని, నేటి విద్యార్థులకు పంట సాగు గురించి అవగాహన ఆవశ్యకమని తెలిపారు. నేటి విద్యా విధానంలో తరగతి బోధనతో పాటు క్షేత్ర సాయి బోధన ఎంతో అవసరమని, విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు ఇది ఎంతగానో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 1100 కిలోమీటర్ల కొత్త రహదారులు

**హైదరాబాద్:** తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్) 15 కొత్త జాతీయ రహదారులను నిర్మించనుంది. మొత్తం 1,123 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టులకు రూ.33 వేల కోట్లు ఖర్చు కానుంది. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారుల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతమిస్తుంది.తెలంగాణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలకం కాగా.. తెలంగాణలో కొత్తగా 15 జాతీయ రహదారులు నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) భారీ ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 కొత్త ఎన్‌హెచ్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో 12 పనులకు ఇప్పటికే డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను ఆహ్వానించింది. మిగిలిన మూడు పనులకు త్వరలో బిడ్‌లు పిలవనుంది.ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 1,123 కిలోమీటర్లు కాగా.. ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుంది. కన్సల్టెన్సీ నివేదికలు వచ్చిన తర్వాత త్వరలోనే పనులు ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకోనుంది. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ కల్పన కూడా జరగనుంది. రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు మరింత సురక్షితంగా, వేగంగా మారతాయి.

**ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు**

నిజామాబాద్–జగ్‌దల్‌పూర్ (ఎన్‌హెచ్–63): నిజామాబాద్–జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రోడ్డు పనులు, బ్రిడ్జిల



నిర్మాణం, బోధన్–నిజామాబాద్ సెక్షన్‌ను విస్తరించి వంతెనలు ఏర్పాటు.

## కాటమయ్య కిట్లతో సంపూర్ణ రక్షణ

-ఎస్ లింగోటం గ్రామంలో కాటమయ్యకిట్ల పంపిణీ కార్యక్రమం




**చౌటుప్పల్. ఆగస్టు 7. ప్రభాత సూర్య :** కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు సంపూర్ణ రక్షణ కలుగుతుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తెలంగాణ టాడి టాపర్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమంను గురువారం స్వాములవారి లింగోటం గ్రామంలో ఎక్సైజ్ రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్లపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పబ్బు రాజు గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని గీత కార్మికులకు వారి చేతుల మీదుగా కాటమయ్య కిట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ .. గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలకు గురి కాకుండా ప్రభుత్వం కాటమయ్యకిట్లు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. అనంతరం రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ.. గీత కార్మికులు కాటమయ్యకిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కిట్ల వాడకంపై శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. కాటమయ్య కిట్లను అందుకున్న గౌడన్నలు కాటమయ్య కిట్లు తమకు సౌకర్యావంతంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ వెల్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ గీత సహకార సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్య గౌడ్, బొడిగె ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవెల్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గంగాపురం, గంగాధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గంగాపురం నరహరి, రాచకొండ నరసింహ గౌడ్, చేగురీ దేవేందర్, దేశగోని రమేష్ యాదవ్, ఎక్సైజ్ ఎస్సైలు శివకృష్ణ, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలమాకుల నరసింహ, మదగోని శేఖర్, జాల మల్లేష్ యాదవ్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ రాఖీల తో విద్యార్థుల వినూత్న ప్రయత్నం

విద్యార్థుల ప్రతిభకు ప్రశంసల జల్లు

రాఖీ తెలిపిన సందేశం భళా.. భళారే..!

మర్రిగూడలో విద్యార్థుల ముందస్తు రక్షాబంధన్ వేడుకలు







**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి ప్రాథమిక ఉన్నంత పాఠశాల విద్యార్థులు గురువారం ముందస్తుగా రక్షబంధన్ వేడుకలను నిర్వహించారు.. రక్షాబంధన్ రాఖీలను విద్యార్థులు స్వయంగా తయారు చేశారు.. విద్యార్థులు తయారుచేసిన రాఖీలపై అందరికీ అవగాహన కలిగే విధంగా ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేట్ పాఠశాలకు మధ్య తేడాలను అలాగే




ఆడపిల్లలను గౌరవించే విధంగా ఓ సందేశం అందరిని అబ్బురపరిచింది. ఇంతకీ ఆ సందేశాలు ఏంటని ఎదురు చూస్తున్నారా...? అయితే ఇంకెందుకు ఆలస్యం మీరే చదవండి.. "ప్రభుత్వ బడి ముద్దు ప్రైవేట్ బడి వద్దు", "ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం" ఇలాంటి సమాజాన్ని మేలుకొలిపే సందేశాలు తెలిపే రక్షాబంధన్ రాఖీలను తయారుచేసి అందరి మన్ననలు పొందారు.. ఈ సందర్భంగా ఇంతటి గొప్ప సందేశాన్ని తెలిసిన విద్యార్థులకు ఎంపీడీవో మూనయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారి మునగాల కృష్ణారెడ్డి మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, మర్రిగూడ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కళా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బాడిగా అంజయ్య లు ప్రశంసలుతో ముంచెత్తారు.. అనంతరం విద్యార్థులు వారందరికీ రాఖీలు కట్టి ముందస్తుగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇలాంటి సృజనాత్మకంగా స్వయంగా రాఖీలు తయారు చేయడంలో ఉపాధ్యాయులు లెక్కలపల్లి వెంకటేశ్వర్లు, రత్న కుమారి లు విద్యార్థులకు ప్రోత్సాహకం కలిగించారు..

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

**నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం**
**చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు**
**కార్మికులందరికీ హెల్త్ కార్డులు బీమా**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవి స్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి :** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ




సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులుభీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రిజెర్వేషన్లు అమలు చేయాలి

**బీఎస్పీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి**
**బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్**



**మంథని :** బీసీ ప్రజలను మోసం చేసేందుకే అన్ని పార్టీలు రాజకీయ డ్రామాలు చేసున్నాయని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి జనాభా లెక్కల ప్రకారం బిసి రిజెర్వేషన్ అమలు చేసి రాజ్యాంగం 9వ షెడ్యుల్ లో పొందుపరచాలని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లుడిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం గురువారం మంథనిలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలని మండల, సెక్టార్, బూత్ కమిటీ లు నిర్మాణం చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ గెలిపించుటకు నాయకులు ,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎన్నికలకు ముందు బిజెపి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైతున్న విషయాన్ని బహుజన సమాజానికి తెలియజేయాలని అన్నారు. ఓట్లు కోసం బహుజన సమాజాన్ని మోసం చేయుటకు అగ్రకుల పార్టీలు పోటీ పడుతున్న కుట్రలను ప్రజలకు తెలుపలన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, నియోజకవర్గ కార్యదర్శి మంతెన చందు, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ జింక ఉదయ్, బీఎస్పీ కమాన్ పూర్ సెక్టర్ అధ్యక్షులు రామ్ షాన్, సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం లు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం

## ముగియనున్న శ్రీ ఆది వరహా జయంతి ఉత్సవాలు.

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం స్వామివారి అష్టోత్తర శత ఘటాభిషేక మహోత్సవము 108 కలశములతో స్వామివారికి అభిషేకం వేద పండితుల మంచోత్సవాల మధ్య నిర్వహించారు. ఉదయం స్వామి వారి వద్ద సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం నిర్వహించారు అనంతరం నిత్యాభిషేకం గోపూజ కార్యక్రమం కొనసాగించారు. అలాగే చివరి రోజు పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టిని నిర్వహించడం జరిగింది. కాగా చివరి రోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొందరు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యం కమాన్ పూర్ మరియు గోదావరిఖని టూ టౌన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సింగరేణి సంస్థ సెక్యూరిటీ వారు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ఆలయ ఈవో కాంతరెడ్డి జాగ్రత్తలు తీసుకున్నారు. వేద పండితులు కలకుంట్ల వరప్రసాద్ రామానుజాచార్యులు ఆధ్వర్యంలో కలశ పూజలను నిర్వహించారు. కాగా ఈ వేడుకలకు గాను గోదావరిఖని ఏ సిపి మడత రమేష్, సింగరేణి సంస్థ ఆర్.జి.3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తోపాటు తెలంగాణ ప్రాంతం నుండి భక్తులు



భారీ సంఖ్యలో హాజరయ్యారు. గురువారంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు ముగిస్తాయి.

## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం

## మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ

**కోరుట్ల :** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుంది అని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి

## కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల :** జిల్లాలోని కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను

## సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల :** మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హన్స్ ఇండియా న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితం కాగా, కొంతమంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి,దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐ కి వివరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పసుపు పంట సాగు పై రైతులకు శిక్షణ తరగతులు

**కోరుట్ల :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉద్యానశాఖ జగిత్యాల జిల్లా సహకారంతో మల్లాపూర్ మండలం లోని కొత్త దామరాజ్ పల్లి గ్రామం రైతు వేదికలో పసుపు పంట సాగు పద్ధతిలో అధునాతన పద్ధతులను సూచన,సలహాలను రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పసుపు బోర్డ్ చైర్మన్ పల్లా గంగారెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ పసుపు సాగు చేసే పద్ధతిలో యాంత్రికరణ పెంచాలని, పసుపును కొత్త పద్ధతుల ద్వారా వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని వాటి మీద రైతులు దృష్టి సారించాలన్నారు. రైతు సహకార సంఘం ఏర్పాటు చేసుకొని అందులో సభ్యులుగా మారి సంఘటితంగా అధునాతన పద్ధతులను అనుసరించుకుంటూ పసుపు సాగును రైతులకు మరింత లాభదాయకంగా చేసుకోవాలని సూచించారు. ఆనంతరం ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ హజరై మాట్లాడుతూ, ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు సబ్సిడీ అందుబాటులో ఉందని పసుపులో యాంత్రికరణను ప్రోత్సహించడానికి రైతులు ముందుకు రావాలని ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం సైంటిస్ట్ బి. మహేందర్ హాజరై మాట్లాడుతూ రైతు పసుపు పంటలో చీడపీడల నివారణ కొరకు సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కే శ్రీనివాస్, ఏఈఓ వైష్ణవి, ఏవో లావణ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో

## పారమిత విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్ :** ఈ నెల 5 నుండి 7 వ తేదీ వరకు తెలంగాణ జూడో అసోసియేషన్ ఆద్వర్యంలో వరంగల్ జిల్లా లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో కాడేట్ (జూనియర్స్) ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి.రణవీర్ రాజ్ అండర్-90 కేజీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రణవీర్ రాజ్ ను పాఠశాల చైర్మన్ డా॥ ఈ ప్రసాదరావు పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్ పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘోర ప్రమాదం

## బైకును ఢీకొన్న కారు..

**ఇద్దరికీ తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం..**

**జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట రోడ్డు స్మశాన వాటిక దగ్గర గురువారం మధ్యాహ్నం అతివేగంగా వచ్చిన కారు బైకును ఢీకొంది ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక బాలుడి పరిస్థితి విషమంగా ఉంది, వివరాల్లోకి వెళితే జమ్మికుంట లోని ఒక ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన ఆదిత్య అనే బాలుడి తండ్రి ఆరోగ్యం బాగాలేక కరీంనగర్ ఆస్పత్రిలో చేర్పించగా తల్లి కూడా తండ్రి వద్ద ఆసుపత్రిలో ఉండి బాలుడిని తమ వద్దకు తీసుకురావడానికి కన్నాపూర్ గ్రామానికి చెందిన ఎండి సల్మాన్ తండ్రి పేరు రఫీ అనే వ్యక్తికి చెప్పి తన బాలుడిని తమ వద్దకు తీసుకురావాలని తెలుపగా వారు ఉపాధ్యాయుల ఔటింగ్ పర్మిషన్ తీసుకొని బాలుడిని తన బైక్ పై ఎక్కించుకొని వెళ్తున్న సల్మాన్ తో పాటు తన మిత్రుడు గండికోట,శ్రీకాంత్, లతోపాటు ఆదిత్య ను కూడా తీసుకొని వెళ్లే క్రమంలో ఆబాది జమ్మికుంట రోడ్డులో గల స్మశాన వాటిక ముందు ఎదురుగా వస్తున్న కారు అధిక వేగంతో రాంగ్ రూటులో వచ్చి ఒక్కసారిగా బైకును ఢీకొనగా బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలతో పాటు కాళు విరిగాయి మూడవ తరగతి చదువుతున్న ఆదిత్య అనే బాలునికి తలకు రక్త గాయమై కాలు విరిగి ప్రైవేట్ పార్ట్ లో దెబ్బ తగిలి రక్తస్రావం జరుగుతుంది.

# చిల్ మూడ్‌లో రష్మిక..

## విరుపులతో కుర్రాళ్లను ఆగం చేస్తున్న బ్యూటీ!

వరస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంటున్న చిన్నది రష్మిక. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ ఏ కాస్త సమయం దొరికినా చాలు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ సింపుల్ లుక్ లో ఒళ్లు విరస్తూ దిగిన ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాలు చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందాల ముద్దుగుమ్మ రష్మిక మందన గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ చిన్నది, ఈ మూవీలో తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుని, తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా ఛలో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, గీతా గోవిందం సినిమాతో మంచి యూత్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడును అవకాశాలు వరించాయి. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది. ఇక ఈ మధ్య రిలీజైన సికిందర్ ఫ్లాప్ అయినప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ మాత్రం ఏ మాత్రం దగ్గలేదు. ప్రస్తుతం ఈ చిన్నది రష్మిక ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్బోది సినిమాల్లో నటిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ..కుర్రకారు మనసు దోచేస్తుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్‌లో బ్లాక్ అండ వైట్ డ్రెస్‌లో ఉన్న పలు ఫొటోలు షేర్ చేసింది. అందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.






# మేఘం వర్షించదా..

# ‘అర్జున్ చక్రవర్తి’ నుంచి లవ్ సాంగ్ రిలీజ్

విజయ రామరాజు ప్రధాన పాత్ర పోషించిన చిత్రం ‘అర్జున్ చక్రవర్తి’ విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో 16 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంది. యూట్యూబ్ లో 1.5 మిలియన్ల వ్యూస్ దాటింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ ‘మేఘం వర్షించదా’ రిలీజ్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ కంపోజ్ చేసిన ఈ పాటకు విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వుంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్ , సుజిత్ శ్రీధర్ పాడారు. ఇక ఈ సినిమాలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అర్జున్ చక్రవర్తి ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బ్లాక్ డ్రెస్సులో దివ్యభారతి అందాలు అదరహో..





# 2028కి కూడా పుష్ప3 రావడం కష్టమే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. తొలి పార్ట్ 2021లో రిలీజైంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు పాన్ వరల్డ్ రేంజ్ లో ఫేమస్ కావడంతో పుష్ప2 చిత్రానికి క్రేజ్ పెరిగింది. ఇక ఈ మూవీ గత ఏడాది విడుదలై ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టింది. ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని చిన్న హింట్ ఇచ్చారు మేకర్స్. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని రాబిన్ హుడ్ ప్రమోషన్లలో భాగంగా మైత్రి మూవీస్ నిర్మాత రవిశంకర్ చెప్పుకొచ్చారు. అయితే బన్నీ, సుకుమార్ బిజీ షెడ్యూల్ చూస్తే పుష్ప 3 చిత్రం 2028కి రావడం డౌటే అనిపిస్తుంది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కావాలంటే ఎలా లేదన్నా రెండేళ్లు పైన పడుతుంది. అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ.. త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈ చిత్రం చేస్తే పుష్ప 3 అనుకున్న టైమ్‌కి రావడం కష్టం. అట్లీ సినిమానే దాదాపు 2027 దాకా చేసేలా కనిపిస్తుంది. ఇక త్రివిక్రమ్ చిత్రం ఎంత లేదన్న ఏడాదిన్నర సమయం తీసుకుంటుంది. మరి పుష్ప 3 ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది, ఎప్పుడు పూర్తై థియేటర్స్‌లోకి వస్తుంది. చూస్తుంటే 2028 లో పుష్ప 3 సాధ్యం కాదు సరికదా అసలు అప్పటికి సెట్స్ మీదకు వెళ్లడం గొప్పే అంటున్నారు. అయితే పుష్ప2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో పుష్ప 3 కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప రాజ్ మేనియాని మరోసారి తెర మీద చూసేందుకు ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు. కాని బన్నీ కమిటైన సినిమాలని బట్టి చూస్తుంటే 2028లో పుష్ప3 రావడం కష్టమే అని తెలుస్తుంది. ఇక సుకుమార్ పుష్ప2 తర్వాత ఏ ప్రాజెక్ట్ స్టార్ట్ చేయలేదు. రామ్ చరణ్‌తో తన తదుపరి మూవీ చేయనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చరణ్.. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది చేస్తున్నాడు. ఇది పూర్తయ్యాక సుకుమార్– రామ్ చరణ్ కాంబో ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.